విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 18, జనవరి 2023

ఇళ్ల నిర్మాణాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : జగనన్న ఇళ్ళు, టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులతో సీపీఐ నాయకులు మంగళవారం సంతకాల సేకరణ చేశారు. ఆపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 9,10 వ డివిజన్లలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్, నగర కార్యదర్శి శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయా డివిజన్ల పరిధిలోని రాణినగర్, రాజమ్మ కాలని, వినాయక్ నగర్ తదితర ప్రాంతాల్లో వందలమంది టిడ్కో ఇళ్ళు, జగనన్న ఇళ్ళ లబ్ధిదారులతో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ నియోజకవర్గంలో సుమారు 30 వేల మందికి జగనన్న ఇళ్ళు మంజూరు చేసిందే గాని ఇప్పటి వరకు కనీసం మూడువందల ఇళ్ళు కూడా పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. జగనన్న ఇళ్ళకు కేంద్రం ఒక లక్ష యాభై వేలు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 30 వేల రూపాయలు కలిపి మొత్తంగా ఒక లక్ష ఎనభై వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. ఒక లక్షా ఎనభై వేలతో ఇల్లు ఎలా నిర్మించుకుంటారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. జగనన్న ఇళ్ళ లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆక్రమంలోనే గత ప్రభుత్వ హాయంలో 80 శాతం పూర్తైన టిడ్కో ఇళ్ళను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకుండా నాలుగేళ్లుగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు.లబ్ధిదారులు 500 నుండి 12,500,25 వేలు,50 వేల చొప్పున బ్యాంక్ డిడి ల ద్వారా ప్రభుత్వానికి చెల్లించి సొంతింటి కోసం ఆశతో ఎదురు చూశారని అయితే జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం వారి ఆశలు అడియాలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ నిర్లక్ష్య వైఖరికి లబ్ధిదారులు వడ్డీలు కట్టలేక అప్పులపాలయ్యారని ఏకరువు పెట్టారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి టిడ్కో ఇళ్ళకు త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, చెత్త సేకరణ తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు.30 న లబ్ధిదారులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని ఫిబ్రవరి 6 న టిడ్కోజగనన్న ఇళ్ల కేటాయింపులపై లబ్ధిదారులతో సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సహా రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లకు లబ్ధిదారులతో సేకరించిన వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ,రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి అలిపిర, కార్యవర్గ సభ్యులు నాయకులు ఎల్లుట్ల నారాయణస్వామి,మున్నా,చాంద్ బాషా, సుందర్ రాజు, రఫీ, రాజు,నాయకులు మోహన్, యశోదమ్మ, ఫరీద తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జగనన్న కాలనీలకు 5 లక్షల మంజూరు చేయాలని లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న కాలనీలో పేరుతో నిర్మిస్తున్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు 1,80,000 ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతపురం రూరల్ మండలంలోని ఏ నారాయణపురం పంచాయతీ కాలనీలలో ఇంత పట్టాలు ఇచ్చిన వారితో మాట్లాడి మీకు ఇచ్చినటువంటి ఇంటి మొత్తం 1,80,000 చాలదు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులతో సంతకాలు చేయిస్తున్న సిపిఐ నాయకులు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి, సిపిఐ నాయకులు గోవిందరాజులు, బి. యుగంధర్ రెడ్డి, వెంకటేశులు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దుకాణాల్లో దొంగతనం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున నాలుగు దుకాణాల్లో దొంగలు

దొంగతనాన్ని పాల్పడ్డారు. స్థానిక టవర్ క్లాక్ సమీప ప్రాంతంలో ఉన్న సత్యనారాయణ కిరాణా దుకాణంలో, మరియు ఆర్ కె గిఫ్ట్ షాప్,పరి ఫ్యాషన్ బట్టలదుకాణం, విష్ణు దుకాణంలలో దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. దుకాణాల పైకప్పులకు రంధ్రాలు పెట్టి అందులో నుండి ప్రవేశించి విలువైన వస్తువులు, డబ్బులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఉరవకొండ ఎస్.ఐ వెంకటస్వామి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వెళ్లి షాపుల యజమానులు నుండి వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజిని పరిశీలించారు. మొత్తం లక్ష రూపాయలు చోరి జరిగినట్లు తెలుస్తోంది. సత్యనారాయణ కిరాణా దుకాణంలో 70వేలు విలువైన సిగరెట్లు, ఆర్కె గిఫ్ట్ షాపులో 8 వేల నగదుతో పాటు గిఫ్ట్ ప్యాకెట్లు, మరో దుకాణంలో 6వేలు విలువైన వస్తువులు, 12వేలు నగదు దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. దుకాణాలకు ఎదురుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల దొంగలు దీనిని అవకాశం గా భావించి తరచూ దొంగతనాలకు పాల్పదుతున్నారని, దుకాణాల ముందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా నివారించాలని వారు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

గడపగడపకు ప్రభుత్వాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని హావలిగి, గడేకల్ గ్రామంలో 18, 19వ తేదీలలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఇన్చార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బసన్న, జడ్పిటిసి హనుమంతు, మాజీ జెడ్పిటీసి తిప్పయ్య, వైసీపీ నాయకులు కరణం భీమిరెడ్డి, మేకల పంపాపతి, భరత్ రెడ్డి, సర్పంచ్ సుశీల, ఎంపీటీసీ ఓబులేష్, ఉప సర్పంచ్ పార్వతి తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విడపనకల్ మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

భూముల కొనుగోళ్లపై టీడీపీ అసత్య ప్రచారం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గం లో తన భర్త పేరుతో భూములు కొన్న మాట వాస్తవమేనని అయితే మహిళా బీసీ

మంత్రి అయిన తనపై పథకం ప్రకారం తెలుగుదేశం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ మండిపడ్డారు. మంగళవారం కళ్యాణదుర్గంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వారం రోజులుగా కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టీలోని రెండు వర్గాల నాయకులు నాపైన, నా భర్త పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తన భర్త పేరుతో భూములు కొన్న విషయం అందరికీ తెలిసిందేనని అయితే మీలాగా బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేసి దాచుకోవడం దోచుకోవడం చేయలేదని ఆరోపించారు.. గత ప్రభుత్వ హయాంలో హనుమంతరాయ చౌదరి, ఆయన కుమారులు మారుతి చౌదరి ఉదయభాస్కర్ చౌదరి చేసిన అక్రమాలు ప్రజల ముందు ఉంచుతామని సవాల్ విసిరారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు నిరూపణ చేయాలని లేనిపోని అసత్య ప్రచారాల ద్వారా ఎన్నాళ్లు కాలం గడుపుతారని మండిపడ్డారు .. మీరు మగాళ్ల అయితే నేను చేసిన అక్రమాలపై ఆధారాలతో సహా బయట పెట్టాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు.. నియోజకవర్గంలో మహిళా మంత్రిగా బీసీ మహిళగా తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే పథకం ప్రకారం తెలుగుదేశం పార్టీ నేతలు రోజు పత్రికల్లో రాయించుకుంటున్నారని ఇలాంటి పద్ధతి మానుకోకపోతే ప్రజలు ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తానే గెలుస్తున్నారని జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని నియోజకవర్గ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు.

మంత్రి ఉషశ్రీని బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ తన భర్త

శ్రీచరణ్ రెడ్డి పేరుతో, మరికొందరు బినామీల పేరుతో సీలింగ్ అతిక్రమించి కారు చౌకగా భూములు కొనుగోలు చేసి నట్లు ఆధారాలతో చూపుతున్నామని, సమగ్ర విచారణ చేసి మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమంతరాయ చౌదరి ఆయన కుమారుడు మారుతి చౌదరి డిమాండ్ చేశారు.. గవర్నర్ చొరవ తీసుకొని మంత్రి ఉషశ్రీ పై విచారణ చేయాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కనగానపల్లి, కంబదూరు మండలాల్లో 160 ఎకరాల ప్రైవేటు భూమిని సుజలాన్ కంపెనీ నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇక్కడ రిసార్ట్స్ ఏర్పాటు చేసుకొని సమీపంలోని పెన్నా నది నుంచి ఇసుకను దంపింగ్ చేసి అక్కడి నుంచి కర్ణాటకకు అక్రమ రవాణా చేసి డబ్బులు సంపాదిస్తున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో కాలనీలకు సేకరిస్తున్న భూముల్లో రైతుల దగ్గర కప్పం కట్టించుకోవడానికి రెండు ఎకరాల భూమి తన బినామీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయం వాస్తవం కాదా అన్నారు. ఇవన్నీ వాస్తవాలు అయితే తమపై ఎదురుదాడి చేసి నిజాల్ని దాచాలు అనుకోవడం అవివేకం అన్నారు. స్థానికేతరులైన మంత్రి ఉషశ్రీ కి ప్రజలు త్వరలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు, తాగునీటి వసతి , పక్కా భవనాల నిర్మాణాలు చేపడితే కళ్ళుండి కబోదిల అవాస్తవాలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

లాకప్ డెత్ పై పలు అనుమానాలు

జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం

- సీఐతో,ఇద్దరు కానిస్టేబుళ్లు, హెూంగార్డు సస్పెన్షన్
- ఆర్డీవో, ఉన్నతాధికారులు మీడియా సమక్షంలో శవపరీక్ష
- దర్యాప్తు చేస్తామంటున్న ఆర్డీవో

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: జిల్లా పరిధిలోని ఆత్మకూరు మండలం పనస గ్రామానికి చెందిన రామాంజనేయులతో పాటు మరో ఇద్దరు పట్టణానికి సమీపంలో ఉన్న పై తోట యందు గొర్రెల దొంగతనానికి వెళ్లి కాలనీ వాసులకు దొరికి పోలీసుల కు పట్టుబడ్డ విషయంలో విషయంలో మంగళవారం తెల్లవారుజామున రామాంజనేయులు అనే గొర్రెల దొంగ స్టేషన్లోనే తన లుంగితో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో కలకలం రేపింది. స్పందించిన జిల్లా ఎస్పీ కె. పకీరప్ప తక్షణమే స్పందించి అర్బన్ సీఐ శ్రీనివాసులు తో బాటు కానిస్టేబుల్ మధు, గంగన్న, హెూంగార్డ్ రమేష్ లను సస్పెండ్ చేసినట్లు కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు మంగళవారం ఉదయం మీడియా మిత్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి డ్యూటీలో ఉన్న కానిస్టేబుళ్లు నిందితులకు ప్రత్యేక సెల్ నందు ఉంచకుండా కంప్యూటర్ గది నందు వదిలివేసి నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఉన్నతాధికారులు కఠిన నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రి కి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. పనస గ్రామం నుంచి మృతుని కుటుంబీకులు వచ్చేంతవరకు ప్రభుత్వ ఆసుపత్రి యందు ఎటువంటి సంఘటన చోటుచేసుకున్న గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మీడియా సోదరులను సైతం నిర్బంధించారు. అనంతరం ఆర్డిఓ, మీడియా, కుటుంబీకుల మధ్య మృతునికి పంచనామా నిర్వహించారు. ఆర్డీవో నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ పోస్ట్ మార్టం అనంతరం ఆధారాలను బట్టి ఉన్నతాధికారు లతో సమీక్షించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మృతి చెందిన రామాంజనేయులకు ఇదివరకే నాలుగు కేసులు నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. బాధ్యులకు న్యాయం చేస్తామన్నారు.మృతి చెందింది న వీరాంజనేయులు భార్య మమత, నాలుగవ తరగతి చదువుతున్న కుమారుడు కౌశిక్, బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి నందు కన్నీరు పెట్టుకున్నారు. అయితే కుటుంబీకులు మీడియా మిత్రులకు సహకరించకపోవడం విశేషం. స్థానిక ప్రజలు పట్టణంలో ఇలాంటి సంఘటనలు పోలీస్ స్టేషన్ నందు జరగడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతూ, పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తర్వులు జారీ చేసిన డీఐజీ

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాయదుర్గం పోలీస్ స్టేషన్లో వ్యక్తి ఆత్మహత్య ఘటనపై సి.ఐ సహా నలుగురు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి రవిప్రకాష్. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రేంజ్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఐజి ఆదేశాలు జారీచేశారు.ఇలాంటి ఘటనలకు తావిస్తే ఎస్సైలు, సి.ఐ లనే కాదు డీఎస్పీలపై కూడా చర్యలు తప్పవని అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఎం.రవిప్రకాష్ విలేకరులకు తెలిపారు. రాయదుర్గం అర్బన్ పోలీసు స్టేషన్లో కురబ రామాంజినేయులు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో సి.ఐ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు మధు బాబు, గంగన్న, హెూంగార్డు రమేష్ లను సస్పెండ్ చేస్తూ అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ని విచారణ అధికారిగా నియమించి ఆ ప్రాథమిక నివేదిక ఆధారంగా సస్పెండ్ చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రేంజ్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఐజి ఆదేశాలు జారీ చేశారు. పోలీసు స్టేషన్లకు ఎవర్నీ అనవసరంగా తీసుకురాకూడదని, అవసరమై పిలిపించినా వెంటనే విచారించి 24 గంటల్లోపు కోర్టు ముందు హాజరు పరచాలన్నారు. ఇలా కాకుండా రాయదుర్గం తరహా ఘటనలకు తావిస్తే ఎస్సైలు, సి.ఐ లనే కాదు డీఎస్పీలపై కూడా చర్యలు తప్పవని డిఐజి హెచ్చరించారు

స్టార్ డయోగ్నిస్టిక్ కేంద్రానికి నోటీసులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా ఇంఛార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యుగంధర్ ఆదేశాల మేరకు స్థానిక సూర్య నగర్ రోడ్డు నందు నిర్వహిస్తున్న స్టార్ డయాగ్నస్టిక్స్ మీద ఆరోపణలు వచ్చాయి. జమ్మలమడుగు చెందిన ప్రకాష్ రెడ్డి అనే వ్యక్తి ఆరోగ్య సమస్యకు సంబంధం లేని పరీక్షలు జరిపి అధికంగా డబ్బులు వసూలు చేశారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ విషయం మీద కార్యాలయం నుండి మాస్ మీడియా విభాగ సిబ్బంది మంగళవారం వెళ్లి స్టార్ డయాగ్నస్టిక్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి రెండు రోజుల్లోగా ఫిర్యాదు మీద వివరణ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో త్యాగరాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 70 వేలు వితరణ

విశాలాంధ్ర- తలుపుల: మండల పరిధి లోని ఈదులకుంట్ల పల్లి పంచాయతీ రాసేపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి కుమారుడు నరసింహారెడ్డి మదుగుతాండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ గుడికి విరాళంగా తన వంతు సాయంగా రూ.70 వేలు విరాళం స్థానిక సర్పంచ్ కుమారి భాయ్ ,దేవేంద్ర గ్రామస్తులు కు అందజేశారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: బడుగు, బలహీన, కార్మిక కర్షక నిరంతరం పక్షాన నిలబడిన ఏకైక పత్రిక విశాలాంధ్ర అని నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పేర్కొన్నారు. సిపిఐ వ్యక్తిగత కార్యాలయంలో సిపిఐ నాయకులతో కలిసి మంగళవారం విశాలాంధ్ర 2023 క్యాలెండర్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ 70 సంవత్సరాలు పైబడి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా పేదల, బడుగు, బలహీన వర్గాల కథనాలను కులం కుశంగా పత్రిక లో ప్రచురించి కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేసిన పత్రిక విశాలాంధ్ర అని వారు కొనియాడారు. సిపిఐ నాయకులు నరసింహులు, ఓంకార్, నాగరాజు నాయక్, హనుమంతు, లక్ష్మీ, దేవమ్మ, తిలక్, బుడేన్ పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో వివిధ గ్రామాల రెవిన్యూ అధికారులు వ్యవసాయ సిబ్బంది అధికారులతో మండల తాహసిల్దార్ బ్రహ్మయ్య ఈ క్రాప్ నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటివరకు ఈ క్రాఫ్ట్ నమోదు పది,500 ఎకరాలను ఈ పంటగా నమోదు చేశారు. దాదాపు ఇంకా 18 వేల ఎకరాలు ఎకరాలు ఈ క్రాప్ నమోదు చేయవలసిందిగా ఉందని, కావున వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఈక్రాప్ నమోదు పూర్తి చేయాలని తాహసిల్దార్ బ్రహ్మయ్య సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య , ఏఈఓ రాఘవేంద్ర, వ్యవసాయ శాఖ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

హరే సముద్రంలో ఫ్యామిలీ ఫిజీషియన్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బొమ్మనహల్ వైద్యాధికారి మహేశ్వరి తెలిపారు. మంగళవారం మండలంలోని హరే సముద్రం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం 104 వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, ఫ్రైడే డ్రై డే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రుక్మిణి, కృష్ణ, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవర

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధర ఘట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవమ్మ దేవి ఆలయంలో దేవమ్మ దేవి ఊరు దేవర సందర్భంగా మంగళవారం ఆలయంలో మహోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే ఊరు దేవ ర సందర్భంగా ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం గంగ జలాన్ని ఊరేగింపుగా తీసుకొని గంగ పూజ చేశారు. నవగ్రహ పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, హెూమం తదితరప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున కుంభాల పూజ, గంగా దీప మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

విడపనకల్లు: మండల పరిధిలోని మళాపురం గ్రామంలో తయమ్మ తల్లి దేవుర మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవర సందర్భంగా అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ శివరాం రెడ్డి అభిమానులు, వైఎస్ఆర్ సీనియర్ నాయకుడు, విడపనకల్లు మాజీ ఎంపిపి రమణ రెడ్డి, దేవుర కార్యక్రమానికి 5,000రూపాయలు విరాళం ఇచ్చారు. మాజీ ఎంపిపి రమణరెడ్డికి మళాపూరం వైఎస్సార్సీపీ సిపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కేసన్న, గురుస్వామి, డీలర్ రవి, సురేష్, రవి, ఓబులేసు, వీరు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేవరలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కనగానిపల్లి: మండలంలోని మద్దెలచెరువు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పెద్దమ్మ, పోతలయ్య స్వాముల ఉరిదేవర కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, ANANTHAPURAMU.

(In the Matter of appointment of guardian to the person and property of the minors R. Bhanu Kiran, R.Jayanth @ T.R. Jayanth and R. Asritha)

G.W.O.P. No : 4/2023

Between:

Chakali Lakshmi @ R. Lakshmi. w/o C. Ravi Kumar R/at N. Venkatampalli (Vi), Nijavalli (P) Kundurpi (M) Ananthapuramu District. ...Petitioner

AND

To whom so ever it may concern. ...Respondent

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా నా కక్షిదారురాలు అయిన చాకలి లక్ష్మి @ ఆర్.లక్ష్మి భర్త Late సి. రవి కుమార్ వీరికి ఆర్.బాను కిరణ్ అనే మైనర్ బాలుడు కలడు. సి. రవి కుమార్‌కు టి.జి. సాయిశ్రీ అనే మొదటి బార్య ఉండేది. ఆమె కూడా 04-09-2011 సం॥లో చనిపోయినది. ఈమెకు R. Jayanth @ T.R. Jayanth R. Asritha అనే మైనర్ పిల్లలు కలరు. సి. రవి కుమార్ A.P.S.P.D.C.L హిందూపురంలో పనిచేస్తూ 27-09-2019 సం॥లో చనిపోయినారు. అందువలన రవికుమార్‌కు రావలసిన Amount మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తీసుకొనుటకు, మరియు మైనర్ల పిల్లలకు గార్డియన్ గా ఉండుటకు గాను ఈ మైనర్ల తల్లి (step Mother) అయిన చాకలి లక్ష్మి @ R.లక్ష్మి పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసుకొన్నది. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల 02/02/2023వ తేదిన ఉదయం 10-30 గంటలకు ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును.

షెడ్యూలు

Amount of Rs: 1,59,055/- i.e E.P.F, Death-cum- Retirement gratuity amount relating to C. Ravi Kumar, who worked in A.P.S.P.D.C. Ltd, Hindupur.

"By order of the court"

K. Narasimha Reddy
Advocate for the petitioner
Ananthapuram. cell No:9440984261

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 18, జనవరి 2023

ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు తగదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పై లేని, పోనీ ఆరోపణలు చేస్తే, సహించమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పై మంగళవారం రేగాటి పల్లి సర్పంచ్ సురేష్ రెడ్డి, రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. అనంతరం వారు మాట్లాడుతూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ధర్మవరంలో ముస్లిం సోదరుల మధ్య చిచ్చుపెట్టి, ఎటువంటి సంబంధం లేని విషయాలపై ఎమ్మెల్యే పై ఆరోపణలు చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ఖబర్దార్ అని వారు హెచ్చరించారు. రైతులు నారాయణరెడ్డి, కొండారెడ్డి, మంజునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, నాగభూషణంతో రైతులు పాల్గొన్నారు.

సత్యసాయి నీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్య సాయి నీటి సరఫరా పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న మంగళవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ సత్యసాయి నీటి సరఫరా పథకము నిర్వహణకు సంబంధించిన టెండర్ నామినేషన్ పద్ధతిలో కానీ 2012 అక్టోబర్ నుండి ఎవ్వరికీ కేటాయించలేదన్నారు. అప్పటి నుంచి కార్మికులకు జీతాలు అందలేదన్నారు. 600 కార్మిక కుటుంబాల సంక్రాంతి పండుగ కు దూరమయ్యారన్నారు. సత్యసాయి నీటి బోర్డు, గ్రామీణ నీటి సరఫరా ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్మికుల వేతనము గురించి నెల ముగిసిన వేతన రిజిస్టర్ తయారు చేయలేదన్నారు. ప్రభుత్వము బిల్లులు నుండి ఈ.పి.యస్.ఈ.యస్.ఐ పేరిట బిలులు తీసుకొని చెల్లించకపోయినా బోర్డు అధికారులు జోక్యము చేసుకోలేదన్నారు. వెంటనే అధికారుల స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాము,మధుసూదన్,రవి రెడ్డి,బాబా ఫకృదీన్, శంకర,వేణు, నరసింహులు పాల్గొన్నారు.

రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

విశాలాంధ్ర-తనకల్లు: రక్తదానం చేసి ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడుదామని తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కదిరిలో ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు ఉదయం 10 గంటలకు కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడునని, మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు, కార్యక ర్తలతో పాటు అభిమానులు, సానుభూతి పరులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భద్రతా వారోత్సవాలను విజవంతం చేద్దాం

విశాలాంధ్ర- కదిరి: ప్రభుత్వ ఆదేశాల మేరకు రహదారి భద్రతా వారోత్సవాలను 18 నుండి 24 వరకు రహదారి భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కదిరి రవాణా అధికారి హరి ప్రసాద్ తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా రవాణా అధికారి ఎన్. కరుణా సాగర్ రెడ్డి ఆదేశాల మేరకు మన కదిరి తాలుకా పరిధిలోని అన్ని మండలాలలో పోలీసుల భాగస్వామ్యంతో రహదారి భద్రతా వారోత్సవాలలో నిర్వహిస్తునట్లు తెలిపారు. 19 తేదీన కదిరి పట్టణంలో వాహన ర్యాలీ నిర్వహిస్తున్న ర్యాలీలో కదిరి లారీ, మిని లారీ మరియు టాక్సీ యజమానులు మరియు డ్రైవర్లు పాల్గొంటు నట్లు తెలిపారు.

నేటి నుండి ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం లో టీడీపీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో 18వ తేదీ బుధవారం నుంచి జరగబోయే ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కప్ సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో బ్రోచర్లు విడుదల చేస్తున్న నాయకులు. మాధవ నాయుడు, సూర్యనారాయణ, మిలటరీ నారాయణ, నాగరాజు రెడ్డి , ప్రసాద్ త్రివేంద్ర నాయుడు, అరుణ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, గోపాల్ , మారుతి ,బాబుల్ రెడ్డి మణికంత, వాసుదేవరెడ్డి, నంజుండా, దాదు, పాల్గొన్నారు.

19 నంచి గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - అగళి: మండలంలోని ఇరిగేపల్లి గ్రామపంచాయతీపరిధిలోని గురువారం నుంచి మూడు రోజులపాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండలపార్టీ కన్వీనర్ మహీంద్ర, ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మడకశిర శాసనసభ్యులు తిప్పేస్వామి హాజరవుతారన్నారు. 19న ఇరిగేపల్లి గ్రామం, 20 న నందరాజనపల్లి గ్రామం, 21న ఇరిగేపల్లి, గొల్లహట్టి గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల నుంచి ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలనివారు కోరారు.

బాలికల హాకీ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానము నందు ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా సబ్ జూనియర్, బాలికల హాకీ జట్టు ఎంపికలను నిర్వహిస్తున్నట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు బంధనాథం సూర్యప్రకాష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సబ్ జూనియర్ విభాగంలో 1-1-2006 తర్వాత జన్మించిన వారు అర్హులని, జూనియర్ విభాగంలో 1-1-2003 తరువాత జన్మించిన వారు అర్హులని తెలిపారు.

వెండి చక్రం తొడుగు బహూకరణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని తొగట వీధిలో గల శాంత కళ చౌడేశ్వరి ఆలయానికి బెంగళూరు వాస్తవ్యులు కాసెట్టి శ్రీనివాసులు మంగళవారం మూడు కేజీల 500 గ్రాములు బరువు గల వెండితో తయారు చేసిన చక్రం తొడుగు ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి వెంకటేశులుకు సమర్పించారు. అనంతరం దాతను శాలువాతో ఘనంగా సన్మానించారు.

12 మంది జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలో సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంలో 16వ తేదీ రాత్రి వచ్చిన సమాచారం బట్టి పట్టణంలోని కేశవ నగర్, పోతిరెడ్డి గ్రౌండ్ దగ్గర, రమణ ఇంటి ఎదురుగా బహిరంగ ప్రదేశంలో మంగ పత్తా అను జూదము డబ్బును పణంగా పెట్టి ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసి రూ.1,73,020 స్వాధీనం చేసుకొని, 14 పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం మంగళవారం విలేకరులతో పేర్కొన్నారు.

సేవే ఏకేసీఎఫ్ ట్రస్ట్ లక్ష్యం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక నామరామయ్య ఫంక్షన్ హాల్లో ఏకేసిఎఫ్ ట్రస్ట్ అధ్వర్యంలో పట్టణంలో 5 వ ఉచిత మెగా కంటి ఆపరేషన్ శిబిరం ట్రస్టు అధ్యక్షుడు హాజీ ఎంఏ ఫయాజ్ అహ్మద్ 76బీడీలు ఆధ్వర్యంలో మంగళ వారం కంటికి సంబంధించిన పరీక్షలు వాటికి సంబంధించిన శుక్లాల పరీక్షలు ఆపరేషన్ పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అర్షద్ అలీ అవేజ్ ,ఉబేదుల్లా మరియు వారి బృందం పాల్గొన్నారు.

వైభవంగా తెప్పమహోత్సవం

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్: మండల పరిధిలోని పంతుల చెరువుకట్ట మీద శ్రీ గంగమ్మ స్వామి తెప్పమహోత్సవం అంగ రంగ వైభవంగా మంగళవారం జరిగింది. చెరువు కట్ట సమీపం మొత్తం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఈ తెప్పత్సవ కార్యక్రమంకు భక్తులు వెలాదిగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పీవీ. సిద్దారెడ్డి తెప్పమహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్న సమయంలో అమ్మవారి ప్రతికాగా కలిషం, దీపంను పల్లకిలో తీసుకువచ్చి చెరువులో ప్రత్యేకంగా రకరకాల పుష్పాలతో అలంకరించిన తెప్ప పై కూర్చోబెట్టి శాస్త్రకంగా పూజలు నిర్వహించారు. అమ్మ వారిని దర్శించుకున్న భక్తులు భక్తీ పరవశంలో మునిగిపోయారు.

తెపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే......మండల పరిధిలోని పంతులు చేరువుకట్ట మీద శ్రీ గంగమ్మ తెప్పమహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పివి. సిద్దారెడ్డి పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ స్వర్ణలత రమణా రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో ఘనస్వాగతం పలికి దుశ్శావలతో సన్మానించారు.

ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో జనవరి 17 నుండి ఫిబ్రవరి 6 వరకు జరిగే పోరుబాట గోడపత్రికలను సీపీఐ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె.ఇసాక్ ,వల్లం రాజేంద్రప్రసాద్, కదిరప్ప మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. పట్టణాలలో ఇళ్ల స్థలాల కేటాయింపులో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్ల స్థలాలు కేటాయించాలన్నారు. కదిరి పట్టణంలోనీ టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో, జగనన్న ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో రేపటి నుండి ఫిబ్రవరి 22 వరకు సంతకాల సేకరణ చేపడతామన్నారు. ఫిబ్రవరి 6న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి లియకత్ అలీ, సహాయ కార్యదర్శి మనోహర్,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మధునాయక్, ఏఐకెఎస్ రైతుసంఘం తాలూకా అధ్యక్షుడు మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడాలగొంది రమణ, సీపీఐ డివిజన్ నాయకులు ఇమ్రాన్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, నాయకులు చంద్ర, శీన నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్: జగనన్న పథకంలో కేటాయించిన లబ్ధిదారులకు పక్క ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి ఓంకార్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నాగరాజు నాయక్, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమంతు, పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్, తిమ్మరాయుడు తదితరులు కళ్యాణదుర్గం పట్టణంలోని కురాకుల తోట జగనన్న కాలనీలో జగనన్న ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు కేటాయించాలని లబ్ధిదారులతో కలిసి అర్జీలు తయారుచేసి సంతకాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన 1,80,000 రూపాయలు పునాదులకే సరిపోతుందని, ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని అన్నారు. జగనన్న కాలనీలో త్రాగునీరు, మురుగు నీటి పారుదల విద్యుత్ సౌకర్యం రోడ్లు చెత్త తరలింపు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. పై డిమాండ్లపై 17 నుండి 29వ తేదీ వరకు లబ్ధిదారులతో ప్రచారం నిర్వహించి ఈనెల 30న లబ్ధిదారులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని, ఫిబ్రవరి 6వ తేదీ న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. అప్పటికి జగనన్న ఇల్లు లబ్ధిదారులకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఫిబ్రవరి 22న సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తామని అన్నారు.

పుట్టపర్తి: జగనన్న కాలనీలకు 5 లక్షల మంజూరు చేయాలని లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బయన్న పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి లోని చిత్రావతి గుట్టపై లబ్ధిదారులతో సంతకాలు సేకరణ చేపట్టారు. సందర్భంగా బయన్న మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న కాలనీలో పేరుతో నిర్మిస్తున్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు 1,80,000 ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిటికో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. పట్టణాలలో ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రతి పేదవాడికి రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. ఫిబ్రవరి 6న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు. ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఫిబ్రవరి 6న జరిగే ధర్నా కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సభ్యురాలు జయలక్ష్మి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

19న యోగి వేమన జయంతిని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-గోరంట్ల: జనవరి 19వ తేదీన యోగివేమన (వేమారెడ్డి) జయంతిని గోరంట్ల పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు రెడ్డి జేఏసీ నాయకులు మంగళవారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రెడ్డి కులస్తులు, కుల బాంధవులు రోజూ ఒక్కరూ హాజరై వేమారెడ్డి జయంతిని విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యోగివేమన జయంతిని ఈనెల 19వ తేదీన అధికారికంగా ప్రకటిస్తూ నిర్వహిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా హాజరుకావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ సంఘం నాయకులు, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, సమరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామిరెడ్డి, ముసలి రెడ్డి, పుట్టగుండ్లపల్లి వెంకట శివారెడ్డి, కరావులపల్లి శంకర్ రెడ్డి, బోర్వెల్ అశ్వర్థ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, జయరామిరెడ్డి, వెంకట రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, కక్కల రఘునాథరెడ్డి, రంగారెడ్డి, నర్సిరెడ్డి, గుంతపల్లి ఓబులరెడ్డి, తో పాటు రెడ్డి కులస్తులు పాల్గొన్నారు, అలాగే రెడ్డి జేఏసీ క్యాలెండర్లను ఆవిష్కరించారు.

వైభవంగా మహొత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణములో చౌడేశ్వరి దేవి జ్యోతుల సామూహిక మహొత్సవాలు తొగట వీర క్షత్రియ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా మంగళవారం కుల బాంధవుల గురువు దివ్యజ్ఞానానందగిరి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. పట్టణంలోని 39 కమిటీలు ఏకతాటిపై మంగళవారం తెల్లవారుజామున 500 అమ్మవారి జ్యోతులను భక్తులు తలపై ధరించి దుర్గమ్మ గుడి వద్దకు ఉదయం 9 గంటలకు చేరుకున్నారు. తదుపరి అక్కడ ఏర్పాటు చేసిన హొమగుండం నుండి భక్తి భావంతో నడుస్తూ, జ్యోతులను దింపారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దంపతులు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, జ్యోతులతో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ చైర్మన్ లింగాల నిర్మల, ఒకటి వీర క్షత్రియ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గడ్డం శ్రీనివాసులు, అధ్యక్షులు బండారు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి శంకర్ యుగంధర్, సహాయ కార్యదర్శి గడ్డం రంగాతోపాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కనగానపల్లి: మండలంలో అగ్రికల్చర్ ఆఫీస్ వద్ద రైతు లోకం డైరీలు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి. రమణ, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మహదేవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతుల అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో సలహాలు సూచనలతో కూడిన రైతు లోకం పుస్తకమును ప్రతి నెల వారి ఇంటికి చేరుస్తూ పంటల ప్రయోజనం కోసం, రైతుల బాగోగుల కోసం ,ఏపీ రైతు సంఘం కృషి చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను అమలు చేయాలని, అనేక ప్రయత్నాలు చేసి చివరికి రైతులు సంవత్సరం పైబడి పోరాటాలు చేసి దాదాపుగా 750 మంది రైతులను బలిగున్న తర్వాత సుప్రీంకోర్టు, ఐక్యరాజ్యసమితి చివాట్లు పెట్టడంతో వెనక్కి తగ్గి రైతులకు క్షమాపణ చెప్పి తాత్కాలికంగా చట్టాలు అమలు కాకుండా చూడడం జరుగుతుంది. ఏఓ కృష్ణవేణి, పశువుల నాగరాజు, గోవిందు పాల్గొన్నారు.

పట్టుచీరలో చౌడేశ్వరి ఆకృతి చిత్రం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణానికి చెందిన డిజైనర్ ఎర్రజోడు శ్రీనివాసులు, లక్ష్మీదేవి, అతని కుమారులైన లోకేష్, చంద్రశేఖర్ లు పట్టువస్త్రంపై శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆకృతి చిత్రాన్ని అత్యంత వైభవంగా రూపొందించారు. సంక్రాంతి పండుగ, సామూహిక జ్యోతుల మహొత్సవ వేడుకల్లో సందర్భంగా దుర్గమ్మ తల్లి దేవాలయానికి అర్పితం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ ద్వారా అత్యంత ఆధునీకరమైన ఎలక్ట్రానిక్ పవర్లూమ్ అండ్ 5376 ఉక్కుల ఎలక్ట్రానిక్ జాకార్తో ఉపయోగించి పట్టువస్త్రంపై అమ్మవారి ఆకృతిని ఎంతో నైపుణ్యంగా భక్తి శ్రద్ధలతో నేయడం జరిగిందన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయ చైర్మన్ సిరిపి పర్వతయ్య, ఆలయ ఈవో వెంకటేశులు కు ఈ పట్టు చీరను అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీదేవి, లోకేష్, చంద్రశేఖర్ల పేరిటన ప్రత్యేక పూజలు చేసి, ఘనంగా సన్మానించారు. ఆలయ సిబ్బంది మల్లికార్జున, హరి పాల్గొన్నారు.

ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆర్ఎంపీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో చిలమత్తూరు మండల ప్రభుత్వ వైద్యాధికారి రామకృష్ణకు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స పేరుతో సామాన్య ప్రజల ప్రాణాలు హరిస్తున్నారని ఆరోపించారు. కేవలం డాక్టర్ అనే పేరుతో ప్రజలకు వైద్యం చేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అత్యవసర చికిత్స విభాగము అంటూ బోర్డులు పెట్టుకొని తీవ్రస్థాయిలో ప్రజల నుండి డబ్బులు గుంజుతున్నారని మండిపడ్డారు. ఇంత జరుగుతున్న ను వైద్య ఆరోగ్యశాఖ స్పందించకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. ప్రమాదకరమైన మందులు అందిస్తూ ఆర్ఎంపీలు ఓకేమందు, ఓకే సూది వేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, వెంటనే ఆర్ఎంపి క్లినిక్స్ సీజ్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డాక్టర్ తక్షణం స్పందించి ఆర్ఎంపి క్లినిక్లను విజిట్ చేయడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ ఎటువంటి సర్టిఫికెట్లు లేకుండా ఏ మందు ఎందుకు వాడుతారు తెలియకుండా అధికడోసిస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారని, ఆర్ఎంపీ క్లినిక్స్ నిర్వాహకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎంపి నిర్వాహకుల పైన తగు చర్యలు తీసుకొనేంత వరకు సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోవింద్ రెడ్డి, చలపతి, సిపిఐ మండల కార్యదర్శి జైచంద్రారెడ్డి, మండల సహాయ కార్యదర్శి బాలచంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అధిక డోస్ మందు ఇస్తే కఠిన చర్యలే

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్య శాలలో మంగళవారం ప్రభుత్వ డాక్టర్ రామకృష్ణ, ఎస్సై శ్రీనివాసులు, ఎంపీడీవో రామ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ హనుమంతు ఆధ్వర్యంలో ఆర్ఎంపీ డాక్టర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వైద్యం కోసం వచ్చే ప్రజలకు అధిక డోస్ మందులు ఇవ్వరాదు, ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. సూది మందులు, సెలైన్ బాటిల్స్ వేయాల్సి ఉంటే పై స్థాయి వైద్యశాలలకు రెఫర్ చేయలే గాని, చికిత్సలు చేయరాదన్నారు. ఒకవేళ ఆర్ఎంపీలు నిబంధనలు అతిక్రమించిన వైద్యం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేసిన, ప్రజలకు ప్రాణహాని జరిగిన అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడనన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో ధర్మవరం
E.P 36-19 O.S 137-2014
Between:
పిటీషనర్ - ఆర్.లక్ష్మిదేవి
v/s
రెస్పాడెంట్స్ - 1) డి.పెద్దన్న (died) by LRs 2) డి.ఎస్.నాగరాజు @ ఏ జె.సి.బి.నాగరాజు R2 3) డి.శంకర్ R3 4) డి.భాస్కర్ R4
all are residing at kota kuruba street. Dharmavaram
R3,R4లకు నోటీసు order 21 rule 66 cpc ప్రకారం పై నెంబరులో R3 మరియు R4 మీ ఆస్తి విక్రయమునకు గాను తేది నిర్ణయించుటకుగాను మీరు పైకోర్టులో హాజరు అగుటకు గాను 09-02-2023వ తేదికి వాయిదా ఇచ్చి ఉంటున్నారు. కావున మీరు ఉదయం 10గంటలకు ఖుద్దున కాని, లేదా వకీలు ద్వారా హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని పక్షములో పైదావాను మీ పరోక్షమున తీర్మానించెదరని తెలుపడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 09-02-2023 ఉదయం 10గంటలకు హాజరు కావలెను.
ఇట్లు
యం.ఆంజనేయులు
వాదిపరం వకీలు - ధర్మవరం.